మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...
జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి 2000/- కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి
16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)
1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 03 ఆదివారం సంపుటి : 27 సంచిక : 266

# వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరిస్తా

## - ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్ శిద్ధా సుధీర్ కుమార్

- ప్రభుత్వానికి, వ్యాపారస్తులకు వేదికగా ఛాంబర్ ఆఫ్ కామర్స్
- ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్‌గా శిద్ధా సుధీర్ కుమార్ బాధ్యతల స్వీకరణ
- ఒంగోలులో ఘనంగా సెంట్రల్ జోన్ స్థాపన వేడుకలు









అగ్ని న్యూస్,ఒంగోలు : ప్రభుత్వానికి, వ్యాపారస్తులకు వేదికగా ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉంటుందని సెంట్రల్ జోన్ చైర్మన్ శిద్ధా సుధీర్ కుమార్ వెల్లడించారు. 2లో

# కందుల సమక్షంలో టీడీపీ లో చేరిన యువ ఓటర్లు



అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో, పట్టణం లోని జవహర్ నగర్ లోని ఆయన స్వగృహం లో పట్టణానికి చెందిన మొదటిసారి ఓటు హక్కు పొందిన 50 మంది యువ ఓటర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తేనే, మార్కాపురం ప్రత్యేక జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని తద్వారా యువతకు భారీ ఎత్తున ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుల రామిరెడ్డి, కొప్పుల శ్రీనివాసులు, కాకర్ల శ్రీనివాసులు, ఉడుముల చిన్నపరెడ్డి, గోపి నాథ్, బొగ్గు శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి


## - గృహ నిర్మాణశాఖ ఈఈ దాశరథి శర్మ



2లో

# కౌన్సిలర్ సిరాజ్ పై కేసు నమోదు

## - సిట్ కు ఫిర్యాదు చేయడంతో దాడికి పాల్పడ్డ వైనం




7లో

# వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరిస్తా

రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల వద్ద వ్యాపారస్తుల సమస్యల పరిష్కరానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్కృషి చేస్తుందనిచెప్పారు. జీ ఎస్ టీ ,ఐ టీ వంటి ఎన్నో సమస్యలను పరిష్కరించేందుకుతమ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఏపీ ఛాంబర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్గా శిద్ధా సుధీర్ కుమార్ శనివారం బాధ్యతలను చేపట్టారు. పరిపాలనా సౌలభ్యం కోసంసెంట్రల్ జోన్ గాచేసి జోన్ చైర్మన్గా శిద్ధా సుధీర్ కుమార్ ను నియమించినట్లు ఏపీ ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు వెల్లడించారు. ఆక్వా , గ్రానైట్, టెక్సటైల్స్ పరిశ్రమల రంగాలకు చెందిన అన్ని సమస్యల పరిస్కారం కోసం ఈ సెంట్రల్ జోన్ కృషిచేయాలని కోరారు.ఘనంగా సెంట్రల్ జోన్ స్థాపన వేడుకలు : ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) సెంట్రల్ జోన్ స్థాపన వేడుకలను శనివారం ఒంగోలులో నిర్వహించారు. ఏపీ ఛాంబర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్గా శిద్ధాసుధీర్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సెంట్రల్ జోన్ వైస్ చైర్మన్గా బెనర్జీ బి. బత్తినేని బాధ్యతలు స్వీకరించారు. వి.సతీష్ బాబు ఛాంబర్స్ సెంట్రల్ జోన్ వైస్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శిద్ధా రాఘవరావు హాజరయ్యారు.ఏపీ ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.రఘురామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, కోశాధికారి ఎస్. అక్కయ్య నాయుడు, రాయలసీమ జోన్ చైర్మన్ కె.వి. చౌదరి, బోర్డు సభ్యుడు కోటిరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఛాంబర్స్లో సభ్యత్వంతో ఎన్నో ప్రయోజనాలు : ఏపీ ఛాంబర్స్ ఆఫీస్ బేరర్లు పి.భాస్కరరావు, ఎల్.రఘురామ్ రెడ్డి, బి. రాజశేఖర్ , ఎస్.అక్కయ్య నాయుడు, శిద్ధా సుధీర్ కుమార్ ఏపీ ఛాంబర్స్ గురించి, దాని ప్రాముఖ్యత, దాని కార్యకలాపాలు, విజయాల గురించి మాట్లాడారు. ఛాంబర్స్లో సభ్యత్వం పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ వాణిజ్య , పరిశ్రమల సమాఖ్య (ఏపీ ఛాంబర్స్), రాష్ట్ర స్థాయి పరిశ్రమల సంస్థ, సుమారు 1,200 మంది కార్పొరేట్ సభ్యులు, 72 అనుబంధ సంఘాల సభ్యత్వంతో సుమారు 27,000 మంది సభ్యత్వంతో ఆంధ్రప్రదేశ్ వాణిజ్యం, పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది ఏపీ రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమల సంస్థ. ఏపీ ఛాంబర్స్ అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ స్థిరమైన ఆర్థికాభివృద్ధితో వాణిజ్యం, పారిశ్రామిక వృద్ధిని పెంపొందించడం కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో మద్దతు సహకారం అందించడంలో ముందంజలో ఉంది.విధాన ఫ్రేమ్వర్క్లు, మార్పులను ప్రభావితం చేయడంలో ఇది కీలక పాత్ర పోషించింది. రాష్ట్రంలో వ్యాపారాల వృద్ధిని ప్రభావితం చేసే సమస్యలను పరిష్కరించడానికి పరస్పర చర్య కోసం వేదిక. వివిధ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి సంఘాలు,ఛాంబర్లు ఏపీ ఛాంబర్లతో అనుబంధించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలకు చెందిన పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు,ఏపీ ఛాంబర్స్ సభ్యులు పాల్గొన్నారు.


# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

అగ్ని న్యూస్,మార్కాపురం: డివిజన్ పరిధిలో 6669 గృహాలు పూర్తి చేయాలనే లక్ష్యాలను నిర్ణయించటం జరిగినదని గృహ నిర్మాణ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ (ఈ ఈ) దాశరథి శర్మ తెలిపారు.శనివారం డివిజన్ కార్యాలయంలో ఉప కార్యనిర్వహక ఇంజనీర్లకు, అసిస్టెంట్ ఇంజనీర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం భాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన డివిజన్ పరిధిలోని ఉప కార్యనిర్వహక ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ కి మెగా కంప్లీషన్ డ్రైవ్ మీద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఫిబ్రవరి నాటికి 5 లక్షల గృహాలను ప్రారంభించాలని సి యం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అదేశించారని ఆయన తెలిపారు. ఈ గృహాలను పూర్తి చేయుటకు మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని లక్ష్యాలను పూర్తి చేయాలని సహాయక ఇంజనీర్లను ఆదేశించి ఉన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం డి ఈ పవన్ కుమార్, గిద్దలూరు డి ఈ ఖదీర్ బాషా, వై పాలెం డి ఈ సురేష్, మార్కాపురం ఏఈ సాయి చందు, మండల సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# విధి నిర్వహణలో విఆర్ఓ నిర్లక్ష్యం

- అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం తప్పుదోవ పడుతోంది
- ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ




అగ్ని న్యూస్, కొనకనమిట్ల: ప్రజలకు సేవలు మరింత దగ్గరకు చేరువ చేయాలనే సదుద్దేశంతో సి యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చారనీ అయితే సచివాలయంలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం తప్పు దోవ పడుతుందనీ కొనకొనమిట్ల ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్ అన్నారు.మండలంలోని రేగుమనిపల్లి సచివాలయాన్ని తనిఖీ చేయగా అక్కడ ఉన్న ప్రజలు విఆర్ఓ కార్యాలయానికి సక్రమంగా రావడం లేదని వీఆర్వో గా పని చేస్తున్న శ్రీకాంత్ నెలకు 5 రోజులు మాత్రమే కార్యాలయానికి హాజరవుతున్నారనీ తెలిపారు.దీంతో తాను రిజిస్టర్ ను తనిఖీ చేయగా కేవలం నెలలో ఐదు రోజులు మాత్రమేసంతకాలు కనిపించాయి. ఉన్నతాధికారులు ఇటువంటి వారిపై చర్యలు తీసుకోకపోతే ప్రజలు ఇబ్బంది పడడంతో పాటు ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనీ సంబంధిత విఆర్ఓ శ్రీకాంత్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానా



అగ్ని న్యూస్, మార్కాపురం: హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానా తప్పదని రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు. మంగళ వారం స్థానిక అల్లూరి పోలేరమ్మ గుడి వద్ద ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాంతక ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చుని తెలియ చెప్పారు. ఇక పై హెల్మెట్లు ధరించని వారిపై ప్రభుత్వం నిర్దేశించిన మేరకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. ప్రయాణ సమయంలో తగిన రికార్డులను (లైసెన్స్)తమ వద్ద ఉంచుకోవాలని మితిమీరిన వేగంతో వాహనాలు నడపకుండా సురక్షితంగా గమ్యం చేరుకోవాలన్నారు.వాహనదారులు తప్పనిసరిగా తమ వాహన సంబంధిత ధ్రువపత్రాలు దగ్గర ఉంచుకునేలా చూసుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.తాగి వాహనం నడపడం వల్ల అనేక వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మద్యం మత్తులో ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడపరాదన్నారు.

## ఓటరు నమోదు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పత్తి రవిచంద్ర



అగ్ని న్యూస్,మార్కాపురం:ఓటరు నమోదు,మార్పుల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ నియోజకవర్గ ఎలక్షన్ కంట్రోల్ రూమ్ పి ఓ సి పత్తి రవి చంద్ర తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్ల వారీగా జరుగుతున్న మార్పులు,చేర్పుల, తొలగింపుల కార్యక్రమంలో భాగంగా శనివారం మార్కాపురం పట్టణ 41,42 పోలింగ్ బూత్ ల నమోదు చేర్పుల ప్రక్రియను పరిశీలించి ,ఓటర్లకు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో 41, 42 పోలింగ్ బూత్ ల బిఎల్ఓ లు మల్లాపురం ఉత్తమ్,చిలుకూరి వెంకట్ రెడ్డి లు ఉన్నారు.






## మాజీ సైనికుల విరాళాల సేకరణ

అగ్ని న్యూస్,కంభం: కంభం సబ్ డివిజన్ మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి సాయుధ దళాల పతాక నిధికి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంభం సబ్ డివిజన్ సర్కిల్ సి.ఐ ఎం.రాజేష్ కుమార్, కంభం మండలం ఎస్ ఐ పులి రాజేష్ విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ లకు మాజీ సైనికులు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎస్.వేణు గోపాల్,సభ్యులు ఎస్. ప్రసాద్, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.మస్తాన్, షేక్.మస్తాన్ వలి, స్వామి కుమార్, సుంకరి సాయి,తదితర మాజీ సైనికులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల గుర్తింపు



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని భూపతిపల్లె గ్రామ పంచాయతీలో ఎంపిడిఓ టి. చందన, యం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పనులకు సంబంధించిన పిఆర్ఏ (పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్) నిర్వహించారు. ఈ సందర్భంగా రాములవాగు వద్ద చెక్‌డ్యామ్‌లు, చెక్‌డ్యామ్ మరమ్మతులు, కమ్యూనిటీ సోక్ పిట్‌లు తదితర పనులను గ్రామస్తులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మహిళలు చురుగ్గా పాల్గొనగా, ఈ ప్రక్రియపై గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మున్నంగి కోటేశ్వరి,ఏపిఓ జీవరత్నం, టిఎ, ఎఫ్ఎ పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు పేదలకు వరాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు:కేంద్ర పథకాలు పేదలకు వరాలనీ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురంధరేశ్వరి, జిల్లా బీజేపీ అధ్యక్షులు పి వి శివా రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ కుటుంబ పాలనను ప్రజలు తిరస్కరించాలని, అలాగే దేశప్రజల అభివృద్ధి కోరుతున్న భారతీయ జనతా పార్టీ కోసం అందరూ పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు,జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్ కాసులు,బీజేపీ నాయకులు రమణ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అమ్మ ఆశ్రమంలో భాగ్యలక్ష్మి పుట్టినరోజు వేడుకలు



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని కొంగలవీడు రోడ్డు లో ఉన్న అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకులు సిరిగిరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో భాగ్యలక్ష్మి పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బేస్తవారపేట కు చెందిన రసూల్ ఈ కార్యక్రమము ఏర్పాటు చేశారు. అనంతరం ఆశ్రమంలో సభ్యులకు భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు.ఆశ్రమంలో ఉన్న వృద్ధులు భాగ్యలక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి,చిన్ని సేవా సంస్థవ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్, తెలుగు వెలుగు ఛానల్ విలేకరి గుర్రం సుదీర్, ఆశ్రమం సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నేడు ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెసు దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు దొంతి రెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. మార్కాపురం రూరల్ అధ్యక్షులు లుంజల శేఖర్ తో కలిసి ఆయన మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ని కలిసి కార్యక్రమం కు ఆహ్వానించామని తెలిపారు.దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.


# పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

## - సర్పంచ్ కొర్ర భూలక్ష్మి కీరా నాయక్



అగ్ని న్యూస్, పెద్దారవీడు: గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కలనూతల సర్పంచ్ కొర్ర భూలక్ష్మి కిరా నాయక్ అన్నారు.మండలంలోని కలనూతల గ్రామంలో తడి, పొడి చెత్తబుట్టలను పంచాయతీ సెక్రెటరీ సుగంధర్ తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమాన్ని మొదలం పెట్టింది అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం రెండు రకాల చెత్త బుట్టలను ప్రజలకు పంపిణీ చేస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన బుట్టలలో తడి చెత్త,పోడి చెత్తను వేర్వేరుగా వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వి.సుగంధర్ ,కలనూతల వైసీపీ నాయకులు, వాలంటీర్స్ ,సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# బి ఎల్ ఓ ల పనితీరును పరిశీలించిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్, తర్లుపాడు: రాష్ట్రంలో ఓట్ల చేర్పులు, మార్పులపై వస్తున్న కథనాలపై ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులతో సమగ్రమైన విచారణ చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత అధికారులతో, బిఎల్ఓ లు బూతు లెవెల్లో సమగ్రమైన విచారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగా మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనితీరును మార్కాపురం డివిజన్ సబ్ కలెక్టర్ సేతు మాధవన్ పరిశీలించేందుకు ఆకస్మికంగా వచ్చారు. విధుల్లో ఉన్న బి ఎల్ వో ల పనితీరును పరిశీలించి అక్రమ ఓట్ల పై ఆరా తీశారు.అనంతరం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ ఓట్లను సక్రమంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలు జరగకుండా పరిశీలించాలని, ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఎవరు ఎలాంటి విమర్శలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించి విధులను కొనసాగించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ ఓట్ల నమోదు ప్రక్రియలో జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్ వెంట మండల తహసిల్దార్ అబ్దుల్ హమీద్, బి ఎల్ వో లు ఉన్నారు.

## కంభాలపాడు లో
# భవిష్యత్తు కు గ్యారెంటీ



అగ్ని న్యూస్, పొదిలి:మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి మండలంలోని కంబాలపాడు గ్రామంలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, యువత భారీ ఎత్తున స్వాగతం పలికి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దుస్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కాటూరి పెద బాబు, ఆవులూరి యలమంద , యర్రంరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,స్థానిక నాయకులు ఆవులూరి కోటప్ప నాయుడు, రామయ్య, చెన్నకేశవులు, ఓబయ్య, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల వ్యాపారులు సరైన అనుమతి పత్రాలను కలిగి ఉండాలి - ఎడిఎ రమాదేవి



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మే ప్రతీ దుఖాణాదారుడు సరైన అనుమతి పత్రాలను కలిగి ఉండాలనీ మార్కాపురం సబ్ డివిజన్ ఏ.డీ.ఏ రమాదేవి తెలిపారు. పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శనివారం ఆమె తనిఖీ చేశారు. ఈ తనిఖీ లలో భాగంగా ఏ డి ఏ మాట్లాడుతూ బయో మందులను విక్రయించే క్రమంలో వారి దగ్గర కచ్చితంగా ఫామ్ –జీ2, జీ3 అనే అనుమతి పత్రాలు తప్పనిసరి అని తెలిపారు. అలా లేని యెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొంటామని ఆమె హెచ్చరించారు. ఎరువుల,పురుగు మందుల వ్యాపారస్తులు కచ్చితంగా సరైన అనుమతి పత్రాలు ఉన్న పురుగు మందులను రైతులకు విక్రయించాలని, రైతులు కొన్న ఎరువులు పురుగు మందులకు రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీ లలో ఏ డిఏ తో పాటుగా మార్కాపురం వ్యవసాయశాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## గిద్దలూరు లో ఎలక్షన్ స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం



అగ్ని న్యూస్, గిద్దలూరు:జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు గిద్దలూరు ఎన్నికల నమోదు అధికారి అధ్వర్యంలో డిసెంబర్ 02,03 వ తేదిలలో జరుగుతున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ బూత్ లో 18 సంవత్సరాల నిండిన యువకుల ఓటు నమోదు కొరకు వచ్చిన అర్జీని బూత్ లెవెల్ అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్రమంలో బిఎల్వోలు తేజస్విని, జి మౌనిక పాల్గొన్నారు.

## బి ఎల్ ఓ లేక ఖాళీగా ఉన్న పోలింగ్ బూత్ లు




అగ్నిన్యూస్,గిద్దలూరు:ఎన్నికల కమీషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎలక్షన్ స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం డిసెంబర్ 2,3 వ తేదీలలో ఏర్పాటు చేసి పోలింగ్ బూతులలో ఏర్పాటు చేశారు. అయితే బూత్ లెవెల్ ఆఫీసర్లు ఉదయం పది నుండి సాయంత్రం ఐదు వరకు అందుబాటులో ఉండి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించాల్సి ఉంది. అయితే గిద్దలూరు పట్టణంలోని వివేకానంద కాలనీ, ఎంపీడీవో కార్యాలయం లో గల బూత్ నెంబర్ 207,208 లలో మధ్యాహ్నం 03.54 లకు బి ల్ ఓ లు లేక ఖాళీ గా వెలవెలబోతున్నాయి.



# కౌన్సిలర్ సిరాజ్ పై కేసు నమోదు

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం 9వ వార్డు కౌన్సిలర్ మొఘల్ సిరాజ్ పై గ్రామీణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు అయింది. గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్ కథనం ప్రకారం మార్కాపురం మండలం గోగులదిన్నె గ్రామానికి చెందిన మందాటి శివారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరాజ్ పై కేసు నమోదు చేశామని తెలిపారు. శివారెడ్డికి చెందిన భూమి ని, సిరాజ్, అతని కుటుంబం పేరు మీద ఆన్లైన్ చేయించుకున్నాడు. దీనిపై శివారెడ్డి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రెండు సంవత్సరాల నుంచి తిరుగుతున్నా పని కాలేదు. చివరికి సిట్ ను ఆశ్రయించాడు. తనపై సిట్ లో ఫిర్యాదు చేస్తావా అని సిరాజ్, అతని అనుచరులు శివారెడ్డి మీద దాడి చేసి,చంపేస్తా అంటూ బెదిరించాడు. శివా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై 447,506 సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.కాగా ఇటీవల కాలంలో సిరాజ్, అతని అనుచరులు భూ తగాదాల నేపథ్యంలో ఇరువురి పై విచక్షణ రహితంగా దాడి చేసినట్లు తెలుస్తోంది.పోలీసులు కాస్త దృష్టి సారిస్తే, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇష్టారీతిన సెటిల్మెంట్ లు చేస్తున్న వారు చాలా మంది బయటకు వస్తారని జనం కోరుతున్నారు.


పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511






ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy